## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

హైదరాబాద్ : రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు.డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎసఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



## హుగ్లీ నదిలో ప్రధాని విహారం

కోల్‌కతా : ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్క తితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివ ద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం క షి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హావ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

## బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

**కోల్‌కతా, నినాదం:**

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ వి టింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివ ద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్

న్యూఢిల్లీ : ఆమఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు. శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ వీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ఢోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా వీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది. ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా' అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నీ కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు

ద కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ముల్లామ్, షోంగ్ఫల్ గ్రామాల్లో కుకీ తెగవారు ఉంటారు. వీరి ఇండ్లపై శుక్రవారం తెల్లవారుఝామున ఆయుధాలు కలిగిన నాగా తెగవారు దాడి చేశారు. ఈ దాడిలో కుకీ తెగకు చెందిన ఇద్దరు మరణించారు. పలువురు మహిళలు, పిల్లలు గాయపడ్డారు. వీరంతా నిద్రలో ఉండగా ఈ దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనలో కొన్ని ఇండ్లను కూడా దుండగులు తగులబెట్టారు. ఈ దాడుల్ని ఎదుర్కొనే క్రమంలో, తమ ప్రాణాల్ని రక్షించుకునేందుకు గ్రామస్తులు ఎదురుదాడికి దిగారు. ఈ దాడిలో నాగా తెగకు చెందిన ఒక వ్యక్తి మరణించాడు. అయితే, కుకీ తెగలవారు చేసిన ఈ ఆరోపణల్ని నాగా తెగ సెంట్రల్ కమాండ్ గార్డ్స్ ఖండించారు. తమ తెగకు చెందిన దళాలు గస్తీ విధులు నిర్వర్తిస్తుండగా.. కుకీ తెగకు చెందిన వారు దాడి చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. అక్కడకు వెళ్లిన తర్వాత కుకీ తెగవారు కాల్పులు జరపడంతో ఒక నాగా తెగ వాలంటీర్ మరణించాడని, మరో నలుగురికి గాయాలయ్యాయని చెప్పారు. దీంతో తాము కూడా ఎదురుకాల్పులు జరిపామన్నారు. ఈ ఘర్షణల నేపథ్యంలో భద్రతా బలగాలు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ఇక రెండు తెగల మధ్య చాలా కాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి.

## లిక్కర్ కేసుల్లో ఇడి సోదాలు

భారతీ సిమెంట్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ క్రుష్ణమోహన్ రెడ్డి నివాసాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, తిరుపతిలోని వారి నివాసాలతోపాటు కార్యాలయాల్లో ఈ తనిఖీలు ఈడీ అధికారులు చేపట్టారు. రూ. వేల కోట్ల ఈ మద్యం కుంభకోణంలో వీరంతా కీలక పాత్ర పోషించినట్లు ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే నిర్ధారించింది. గతంలో వీరంతా అరెస్టయి.. బెయిల్‌పై బయట ఉన్నారు. ఇప్పటికే వీరిని సిట్ విచారించింది. సిట్ నివేదిక ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. వీరి నుంచి గతంలోనే ఈడీ అధికారులు సైతం స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం విదితమే.అక్రమ ఆస్తులను గుర్తించేందుకు ఈడీ అధికారులు సమాయత్తమయ్యారు. అందుకోసం ఈ ఐదుగురి నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది.



# పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హిల్ట్ పాలసీ

కాగా, రాష్ట్రంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరాకు 6 లక్షల రూపాయలుగా ఉన్న విలువ 12 లక్షల రూపాయల నుంచి 18 లక్షల రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాదు నగరం తో పాటు, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ తీసుకువచ్చిందని, ఈ పాలసీని ప్రజాస్వామ్య పద్ధతిలో అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ రిసోర్స్ మొబ లైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పాలసీపై సమీక్ష సమావేశంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ప్రతినిధులు సైతం పాల్గొని వారి అభిప్రాయాలు తెలిపారు. ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ గణనీయంగా పెరిగిపోతున్న తరుణంలో కాలుష్యకారక పరిశ్రమలు అన్నిటిని ఓఆరఆర్ అవతలికి తరలించాలని కంపల్సరీ చేస్తే అందరూ వెళ్ళిపోతారని కొందరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధులు స్వయంగా చెప్పినప్పటికీ, మేం అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అన్ డెవలప్డ్ ల్యాండ్ పాలసీ కింద భూములను అభివృద్ధి చేసే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఇండస్ట్రియల్ పార్కుల ప్రతినిధులు కలిసి అభివృద్ధి చేసుకునే ఆలోచన చేయాలి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తే మంచిదని, చైనా తరహాలో ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులు సూచించారు ఈ సూచనలను స్వాగతిస్తున్నాం, పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తమకు లేదని నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ లక్ష్యం అన్నారు. ఓ.ఆర్.ఆర్ లోపల ఉన్న అన్ని ఇండస్ట్రియల్ అసోసియేషన్ తో కూర్చొని చర్చించి పాలసీ అమలును వేగవంతం చేసుకుందాం అని డిప్యూటీ సీఎం సూచించారు. పాలసీ గైడ్‌లైన్స్ రూపొందించే ముందు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధుల ఆలోచనలకు చోటు కల్పించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు బాగా నడవాలి, కాలుష్యం ఉండకూడదని, పాలసీలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఓపెన్ గా ఉందని కమిటీ సభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల కోసం డార్మెటరీలు తప్పనిసరి చేశామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హిల్ట్ పాలసీని స్వాగతిస్తున్నామని చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం మేము ఉంటున్న భూములను 30 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశామని వివరించినట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ




మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ సెంటర్ తో పాటు దానిని ఆనుకునే ఉన్న 20 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ సభా ప్రాంగణం నుంచి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నారు శనివారం ఉదయం 7.30 గంటలకు కల్వకుంట్ల కవిత బంజారాహిల్స్ లోని తన నివాసం నుంచి ర్యాలీగా అమరవీరుల స్థూపానికి బయల్దేరుతారు ఉదయం 8.15 గంటలకు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు

* ఉదయం 8.25 గంటలకు అమరవీరుల స్థూపం వద్ద నుంచి బయల్దేరుతారు
*ఉదయం 9.30 గంటలకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ హాల్ మెయిన్ గేట్ వద్దకు చేరుకుంటారు
* ఉదయం 10 గంటలకు పార్టీ జెండాను కల్వకుంట్ల కవిత ఆవిష్కరిస్తారు
*ఉదయం 10.05 గంటల ప్రసంగం ప్రారంభిస్తారు.. గంట 15 నిమిషాల నుంచి గంటన్నర పాటు కవిత గారు ప్రసంగిస్తారు

సభ ప్రాంగణం పేరు : ప్రొఫెసర్ జయశంకర్ సార్ సభా ప్రాంగణం
ప్రధాన ద్వారం : ప్రజాకవి కాళోజీ నారాయణ రావు ద్వారము
ఇతర ద్వారాల పేర్లు : రాణి రుద్రమ దేవి ద్వారము
మారోజు వీరన్న ద్వారము
చాకలి ఐలమ్మ ద్వారాము
భోజన శాలల పేర్లు :
సురవరం ప్రతాపరెడ్డి భోజన శాల
సమ్మక్క సారలమ్ భోజన శాల
షోయబుల్లా ఖాన్ (మీడియా) భోజన శాల
క్యాడర్, అతిథులకు 34 వంటకాలతో తెలంగాణ రుచులతో భోజనాలు :

నూతన పార్టీ ప్రకటన అనంతరం పార్టీ కార్యకర్తలు, అతిథులకు తెలంగాణ రుచులతో భోజనాలు వడ్డించనున్నారు. మధ్యాహ్న భోజనం కోసం 34 రకాల వంటకాలను సిద్ధం చేశారు నాన్ వెజ్ లో తలకాయ కూర, బోటీ ఫ్రై, తెలంగాణ మటన్ కర్రీ, నాటు కోడి పులుసు, బొమ్మిడాయల పులుసు, హైదరాబాదీ చికెన్ దమ్ బిర్యానీ, మిర్చి కా సాలాన్, ఎగ్ ఇగురు వడ్డించనున్నారు. వెజిటేరియల్ లో బగరా బైంగన్ మసాలా కర్రీ, కందగడ్డ ఫ్రై, పాలకూర, మామిడి పప్పు, ఆలూ టామాటా, చామగడ్డ పులుసు, కట్ చారు సిద్ధం చేయనున్నారు. తెలంగాణ ప్రత్యేక వంటకాలుగా పేరుగాంచిన మక్క గారెలు, జొన్న రొట్టె, సర్వపిండి, బూరెలు, అరిసెలను కూడా మెనులో చేర్చారు. వీటితో పాటు బగరా రైస్, వైట్ రైస్, సాంబర్, రోటి పచ్చడి, దోస, ఆవకాయ, మిర్చి బజ్జి, పచ్చి పులుసు, పపడ్, పెరుగు, రైతా కూడా ఉండనున్నాయి. మజ్జిగ, రాగి అంబలి కూడా పార్టీ అవిర్భావ సభలో అందుబాటులో ఉంటాయి. ఇక డిజర్ట్ లో బటర్ స్కాచ్ ఐస్ క్రీమ్, షాహి తుక్ డా, జిలేబీ పెట్టనున్నారు

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

వెదురుగట్టులో 43.8, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో 43.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాగల అయిదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల స్థాయిలోనే నమోదవుతాయని, కనిష్ఠంగా రాత్రి ఉష్ణోగ్రతలు 29`30 డిగ్రీలకు పెరుగుతాయని జగిత్యాల పరిశోధనకేంద్రం శాస్త్రవేత్త బి.శ్రీలక్ష్మి తెలిపారు. గాలిలో తేమ ఉదయం 30`50 శాతం, మధ్యాహ్నం 10`15 శాతం వరకు ఉంటుందన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని చెప్పారు.

90 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం కొనుగోలు

**8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు**

**ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్ 24(నినాదం):**

రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు పక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల పక్రియపై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు,జెనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళ్లు, ఫైనాన్స్,మార్కెటింగ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు పక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు పక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు.అంతేగాకుండా ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు,డ్రైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలిలను నియమించాలన్నారు. తూకం ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్ల కుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యాం తరలి రాకుండా ఉండేలా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘాను తీవ్రతరం చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అయ్యో మొత్తాలను రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేలా పౌర సరఫరాలశాఖా మార్కెటింగ్ శాఖలతో పాటు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.

# ఆర్టీసీ సమ్మెకు బలైన శంకర్‌గౌడ్

**పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం**

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**హైదరాబాద్,ఏప్రిల్ 24(నినాదం):**

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

**ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత**

**మ్రుతదేహాన్ని డిపోకు తీసుకెళ్లకుండా అడ్డంకులు**

**పోలీసుల తీరుపై మండిపడ్డ ఆర్టీసీ కార్మికులు**

**డిపోకు తీసుకెళితే నష్టమేంటని**

**బండి సంజయ్ ప్రశ్న**

వరంగల్, : వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డైవర్ శంకర్ గౌడ్ మ్రుతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లేందుకు కార్మికులు యత్నించారు. అందుకు పోలీసులు అంగీకరించలేదు. మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తీసుకెళ్లేందుకు బీఆరఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యత్నించారు. దీంతో పోలీసులను వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహా బీఆరఎస్ నాయకులు, కార్మికులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. అయితే శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్న కేంద్ర మంత్రి సూచించారు. 22 ఏళ్లపాటు నర్సంపేట ఆర్టీసీ డిపోలో శంకర్‌గౌడ్ సేవలందించారని, అక్కడికి తీసుకెళితేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు.

**ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం**

సమస్యను పరిష్కరించకుండా కమిటీలతో కాలయాపన బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపాటు

హైదరాబాద్,ఏప్రిల24(ఆరఎనఎ): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన వీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్టంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందన్నారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం.. కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షానే నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పాల్పడ వద్దు. వి[illegible] సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని' ఆ పార్టీ తెలంగాణ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

**రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది**

**బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పుటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆరఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆరఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్ని విధాలా ఆదుకోవాలని బీఆరఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా **జాకిర్ పర్వీన్ భర్త అబ్దుల్ రషీద్ గారు** ఈ క్రింద కనబరచిన ఆస్తిని రిజిష్టర్డ్ దాన దస్తావేజు నం. 10086/2015 తేదీ 13-05-2015 ద్వారా తన భర్తగారైన అబ్దుల్ రషీద్ గారి నుండి పొందినారు. మరియు వారు ఇట్టి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ లింకు **దస్తావేజులు నంబర్లు: 1) 4228/2013, 2) 3162/2008, 3) 3636/2007, 4) 1767/2005, 5) 8596/2004 6) ఆజ్ఞా పత్రము తేదీ 28-02-2005** పోగొట్టుకోవడం జరిగినది అని తెలిపినారు మరియు పోలీసుల వద్ద ఫిర్యాదు కూడా చేసినారు. ఇప్పుడు సదరు జాకిర్ పర్వీన్ గారు సదరు ఆస్తిని తనఖాపెట్టి రుణము పొందటానికి బ్యాంకు వారిని సంప్రదించినారు. కావున పైన తెలిపిన ఒరిజినల్ లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు లేదా ఇట్టి ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో తగిన ఆధారాలతో 7 రోజులలో ఈ క్రింది చిరునామాకు తెలియచేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలు హక్కు లు చెల్లనేరవు మరియు సదరు దస్తావేజుల యొక్క నిజ ప్రతి ద్వారా బ్యాంకు వారు రుణ ప్రక్రియ ప్రారంభించెదరు.

**ఆస్తి వివరాలు:** ఇంటి నం. 12-97 (New 22-4-92NP) (ప్లాట్ నం. 92 నార్త్ పార్ట్ పై కట్టిన), సర్వే నం. 11 మరియు12, విస్తీర్ణం 111 చ.గ., సీతా హోమ్స్, దావూద్ ఖాన్ గూడ గ్రా॥, సరూర్ నగర్ మం॥, రంగా రెడ్డి జిల్లా. **హద్దులు:**
- తూర్పు : ప్లాట్ నం. 105
- పడమర: 25 ఫీట్లరోడ్డు
- ఉత్తరం: ప్లాట్ నం. 91
- దక్షిణం: ప్లాట్ నం. 92 సౌత్ పార్ట్.

సం/- **అబ్దుల్ ఖధీర్,** B.Com., LL.B. అడ్వకేట్
ఇం.4-2-16/6/హెచ్/2/5, రామయ్య బౌలి, మహబూబ్‌నగర్-509001. సెల్: 9849894232


# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**90 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధం**

**8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**హైదరాబాద్, ఏప్రిల్ 24 (నినాదం) :** రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని, మరో 20 లక్షల బాయిల్డ్ రైస్‌ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు, డ్రైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలీలను నియమించాలన్నారు. తూకం ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా ఉండేలా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘాను తీవ్రతరం చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అయ్యే మొత్తాలను రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేలా పౌర సరఫరాలశాఖా మార్కెటింగ్ శాఖలతో పాటు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు, జనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళ్లు, ఫైనాన్స్ మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.


## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఈక్వినాక్స్ బై ఫినిక్స్ - టవర్ 3, 10 వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ- 500 081.

**స్థిరాస్తి కోసం స్వాధీనతా ప్రకటన (అనుబంధం-4) రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా నెం. పేరు | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | Lan :- LNMDK03723-240010229 1. శ్రీ/శ్రీమతి గుణవతి జంగంగారి 2. శ్రీ/శ్రీమతి జంగంగారి శ్రీనివాస్ ఇరువురి నివాసం : తెలంగాణ మెదక్ ఫతే నగర్, మెదక్, తెలంగాణ, ఇండియా మరియు మెదక్ టౌన్ & మున్సిపాలిటీ, మెదక్, తెలంగాణ - 502110 | మెదక్ జిల్లా మరియు మెదక్ టౌన్ మున్సిపాలిటీ మండలం, బరహీమాంగారి టెంపుల్ దగ్గర, బరహీమాం, బ్లాక్ నెం.6, వార్డు నెం.2 వద్ద గల మున్సిపల్ నెం.2-6-38/1/1, ఎం.టైల్స్ ఫ్లింత్ ఏరియా 519.84 చ.అ.లు మొత్తం 519.84 చ.అ.లు లేదా 57.46 చ.గ.లు, 48.29 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం (అసెస్‌మెంట్ నెం.1110012561) గల ఎం.టైల్స్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హబిబుద్దీన్‌యొక్క ఇల్లు, దక్షిణం: జంగంగారి రవీందర్ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: అయుబ్ అలీ యొక్క ఖాళీ స్థలం. | 18.11.2025 రూ.6,83,540/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల నలభై మాత్రమే) | 21.04.2026 |

ప్రదేశం : మెదక్, తెలంగాణ
తేది: 21.04.2026

సం/-
అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున



## ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరవల్, గుజరాత్-362266.
బ్రాంచ్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి-400063, మహారాష్ట్ర.

**స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ యొక్క తేది: 24.03.2025 నాటి ఉత్తర్వులు అనుసరించి రికార్డు అయిన ప్రకారం 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం సందర్భంగా తనఖా ఆస్తులకు సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ కు బదిలీచేసి ఈ క్రింద షెడ్యూల్ ఎలో తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి SARFAESI చర్యలను చేపట్టినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద **దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **(పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)**ను కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ ఎస్ ఆర్ లాజిస్టిక్స్, దాని యజమాని శ్రీ పట్టాభి సత్యనారాయణ 2. శ్రీ పట్టాభి సత్యనారాయణ (తండ్రి నాగయ్య పట్టాభి) 3. శ్రీమతి మాధవి పట్టాభి (భర్త పట్టాభి సత్యనారాయణ) రుణ ఖాతా నెం. ABHYDSTS000000529373 & ABHYDSTS000000665036 | డిమాండ్ నోటీసు తేది: 06.02.2026 & 06.02.2026 నాటికి రూ. 76,90,056.80 | రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ మరియు మం॥ క్రింద, మల్కాజ్‌గిరి, వసంతపురం కాలనీ వద్ద సర్వే నెంలు. 708, 709 మరియు 710 లలో మొత్తం భూమి విస్తీర్ణము 314.44 చు॥గ॥లలో 178.44 చు॥గ॥లు లేదా 149.17 చు॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 1 భాగములో ఉన్న కామన్ ప్యాసేజ్‌లో భాగమైన 24 చు॥గ॥ల విస్తీర్ణం గల భూమితో సహా 100 చు॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగిన, ఇటుక గోడ ఎసిసి రూఫ్‌తో నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భవనము, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: ప్లాట్ నెం. 1, పడమర: పొరుగువారి ప్రహారి గోడ. | 20.04.2026 (లాంఛనప్రాయ స్వాధీనత) |

తేది: 25.04.2026
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్


# ఓయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌ను సన్మానించిన పల్లెటూరు ప్రసాద్

**సిద్దిపేట, ఏప్రిల్ 24(నినాదం):** ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ కళాశాల సిద్దిపేట ప్రిన్సిపాల్ గా ఆర్ చత్రపతి యాదవ్ నియమితులైన సందర్భంగా పూర్వ విద్యార్థులు పల్లెటూరి ప్రసాద్, బాయికాడి లక్ష్మణ్, తదితరులు శుక్రవారం సన్మానించారు. 2012 సంవత్సరంలో సిద్దిపేటలో పిజి కళాశాల ఏర్పాట్లు చత్రపతి యాదవ్ కృషి మరువలేనిదని దానికి గుర్తింపుగా నేడు ప్రిన్సిపల్ గా పదవి దక్కడం గర్వకారణం అన్నారు. పీజీ కళాశాలలో జర్నలిజం డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసిన చత్రపతి యాదవ్ కు ప్రిన్సిపల్ గా పదోన్నతి దక్కడం సంతోషమన్నారు. శుక్రవారం ఫిజి కళాశాల ఆవరణలో వారిని చాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్ పాల్వాయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మచ్చ శ్రీహరి, గణేష్ బాబు శ్రీనివాస్ మురళి తదితరులున్నారు.



# బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రమేష్ యాదవ్



**చింతపల్లి, ఏప్రిల్ 24 (నినాదం):** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శివర్ల రమేష్ యాదవ్ నియమితులవడం స్థానికంగా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. పార్టీ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, రైతు సమస్యలపై ఉన్న అవగాహనను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించిన పార్టీకి తాను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానని తెలిపారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కిసాన్ మోర్చా బలోపేతానికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ , కార్యదర్శి తూటపల్లి రవి కుమార్ , జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.శివర్ల రమేష్ యాదవ్ నియామకంతో కిసాన్ మోర్చా కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, రైతు సమస్యలపై పార్టీ పోరాటం మరింత బలపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శివర్ల రమేష్ యాదవ్ నియామకం పట్ల మండల బిజెపి అధ్యక్షుడు సముద్రాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, కుక్కుడపు రామకృష్ణ, ఎం ఎం శేఖర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నాళ్ల శివకుమార్, వార్డు సభ్యుడు మాసని సైదులు, జక్కుల రమేష్, ప్రదీప్ కుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పగలే వెలుగుతున్న వీధిదీపాలు



**కోదాడ,ఏప్రిల్ 24(నినాదం):**కోదాడ పట్టణంలోని 19వ వార్డులో గత పది రోజులుగా వీధి బల్బులు పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం వెలుగుతున్నాయి. విద్యుత్ భారీగా వృథా అవుతున్నా అధికారులు స్పందించడం లేదని వార్డు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృథా కాకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, లైట్లు ఆర్పేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# స్పందించని అధికారులు...

**సేవలో నిలిచిన ఆటోడ్రైవర్**





**కోదాడ,ఏప్రిల్ 24(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం నుంచి అజ్మీర తండకు వెళ్లే రహదారి గత కొంతకాలంగా ప్రమాదకర గుంతలతో దారుణంగా మారింది. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో స్థానిక ఆటో డ్రైవర్ స్వయంగా ముందుకు వచ్చి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చే పనిని ప్రారంభించాడు. ప్రయాణికుల భద్రత కోసం తన వంతు కృషి చేస్తున్న అతని సేవాభావాన్ని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.

# లిటిల్ పెబుల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ



**అమీన్పూర్, ఏప్రిల్ 24 (నినాదం):** బీరంగూడలో లిటిల్ పెబుల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపీపీ శ్రీ ఈర్ల దేవానంద్ ,మాజీ సర్పంచ్ శ్రీమతి ఈర్ల నితిషా శ్రీకాంత్ యువ నాయకుడు శ్రీ ఈర్ల ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యా అభివృద్ధికి తమ మద్దతు తెలియజేసి, చిన్నారుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎంతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని తల్లిదండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని దేవానంద్ తెలిపారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 24( నినాదం):** పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారంరెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాజకీయ లాభాల కోసం అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు స్పష్టమైన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు, దుష్ప్రచారాలు బయటపడ్డాయని ఆయన పేర్కొన్నారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని, న్యాయం నిలుస్తుందని ఈ తీర్పు మరోసారి నిరూపించిందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, ఇలాంటి కుట్రలతో తిరిగి ప్రాధాన్యం సంపాదించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి భయపడుతున్న కాంగ్రెస్ నాయకులు, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ రాష్ట్రాన్ని అస్థిరపరచాలని ప్రయత్నిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కానీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు.ఇకపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఇలాంటి అసత్య ప్రచారాలను నిలిపివేసి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. లేకపోతే ప్రజల నుంచి గట్టి ప్రతిస్పందన ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కాలనీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, నాయకులు రాంబో శ్రీనివాస్ మోసినాలి, పాల్గొన్నారు.

# కోదాడలో డీజిల్ కొరత...




**కోదాడ,ఏప్రిల్ 24(నినాదం):** కోదాడ పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ పూర్తిగా కొరత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు సమ్మె కారణంగా నిలిచిపోవడంతో ప్రజలు ప్రయాణాలకు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు ప్రైవేట్ వాహనాలకు కూడా డీజిల్ అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం వాహనదారులు గంటల తరబడి వేచి చూస్తున్నప్పటికీ సరఫరా లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు. ముఖ్యంగా రైతులు, సరుకు రవాణా వాహనాలు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు, లోడింగ్ వాహనాలు నిలిచిపోవడంతో వ్యవసాయ పనులు, సరుకు రవాణా దెబ్బతిన్నాయి.ఇక అత్యవసర సేవలపై కూడా ఈ ప్రభావం పడుతోంది. అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రులకు తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు రాకపోకలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగులు కార్యాలయాలకు హాజరుకావడం కష్టంగా మారింది. డీజిల్ కొరతకు కారణాలు స్పష్టంగా తెలియకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు డీలర్లు సరఫరా లోపం ఉందని చెబుతుండగా, మరికొందరు నిల్వల నిర్వహణలో లోపాలే కారణమని, మరి కొంతమంది యుద్ధం కారణమని అంటున్నారు.ప్రస్తుత పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించి, పెట్రోల్ బంకులకు డీజిల్ సరఫరా పునరుద్ధరించడంతో పాటు పరిస్థితిని సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే రాబోయే రోజుల్లో సమస్య మరింత తీవ్రం కావచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**డీజిల్ కొరతతో పెట్రోల్‌పై ప్రభావం**

కోదాడలో డీజిల్ కొరత కారణంగా పెట్రోల్‌పై కూడా ఒత్తిడి పెరిగింది. రాబోయే రోజుల్లో పెట్రోల్ కూడా కొరతకు గురవుతుందనే భయంతో వాహనదారులు భారీగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరిగి, సరఫరాపై మరింత ఒత్తిడి పడుతోంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం





**• తహసీల్దార్ మంగ**

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 24(నినాదం):** వేసవిలో ప్రయాణికులకు, ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల మీద వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని తాసిల్దార్ మంగా అన్నారు. శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ ప్రధాన ద్వారం ముందర గ్రామపంచాయతీ సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి తాసిల్దార్ మంగ, ఎంపీడీవో జగదీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి, ఉపసర్పంచ్ కొత్తపల్లి నాగయ్యా (శౌరి) విచ్చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న ఎండలు దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని మట్టికుండలలోని చల్లని నీరు అందుబాటులో ఉంచడం ద్వారా కూలీలు రైతులు ప్రయాణికులు రోజువారి కార్మికులకు మండల నలుమూలల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులు మీద వచ్చేవారికి ఎంతో ఉపకారంగా ఉంటుందని గ్రామాల్లో కూడా యువత, స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే మంచిగా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి వివేక్ వెంకటస్వామి రాక

**• కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కదిరి శ్రీకాంత్ నాగిరెడ్డి**



**చేగుంట, ఏప్రిల్ 24 (నినాదం):** మసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, యువజన కాంగ్రెస్, మరియు అనుబంధ, సంఘాలకు నేడు ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లో జరిగే అభివృద్ధి కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి వస్తున్నారు.అని మాసాయిపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కదిరి శ్రీకాంత్ నాగిరెడ్డి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు రావలిసిందిగా కోరారు.

# ప్రతి రైతు పంట వివరాలు నమోదు చేసుకోవాలి





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (నినాదం) :** ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని శంషాబాద్ తహసీల్దార్ కె రవీందర్ దత్ , మండల వ్యవసాయశాఖ అధికారి శ్వేత అన్నారు. గురువారం శంషాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై వ్యవ సాయ విస్తరణ అధికారులు, మీసేవ కేంద్రాల ప్రతినిధులు, గ్రామ పరిపాలన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు ను గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించే కార్యక్రమాని ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమని చేపట్టినట్లు తెలిపారు. భూమి కలి గిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్యా వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీలో రూపొందించబడుతుందని చెప్పారు. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం లబ్ది పొందాలశీటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్ బుక్ , ఆధార్ కు అను సంధానమైన మొబైలు నెంబర్ తో రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి, మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 23 నుంచి మే2 వరకు మండలంలో ప్రత్యేక డ్రైవ్ ఉంటుందని, ఈ అవకాశాని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయిబ్ తహశీల్దార్ వాణి , గ్రామ పరిపాలన అధికారులు, మీ సేవ కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత వినయ్‌కు ఘన సన్మానం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24( నినాదం):** అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న దళిత రత్న అవార్డు ఈ సారి ఎన్. వినయ్ పేరు కూడా ఎంపిక చేసి రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ పేట్ ఎస్ సీ, ఎస్ టి, బి సీ అంబేద్కర్ ఫ్యామిలీ అసోసియేషన్ వారు దళితరత్న అవార్డు గ్రహీత మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్ వినయ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వినయ్ మాట్లాడుతూ వారికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. దళిత రత్న అవార్డు గ్రహీత వినయ్ ను గురువారం ఎస్సీ, ఎస్ టీ, బీసీ అంబేద్కర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో హనుమాన్ పేట కమ్యూనిటీ హాల్ లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వినయ్ సతీమణి శాంతా భాయి, దయాకర్, ఏవీ స్వామి, శంకర్ రావు, సుజాత, ప్రవీణ్, భాస్కర్, కె. ప్రసాద్, జి. నర్సింహ, సీత రాములు, ఎస్. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వం పండిన పంట కొనే దిక్కు లేదు

ప్రభుత్వం పంట కొనుకోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మద్దతు ధర తో పంటలను కొనుగోలు చేయాలి

ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు





**ఖమ్మం, ఏప్రిల్ 24(నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ లో పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దణ్ణం ఉద్దేశించి పువ్వాడ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతు పండించిన పంటను కొనే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో రైతుకు ఎలాంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల పైబడి మొక్కజొన్న సాగు చేసిన రైతులు, వాటిని కొనేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో వారు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులకు బస్తాలు కూడా అందించిన చిత్రం ఉందని అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పరిపాలనలో ఏదైతే కూడా యూరియా కోసం ఎదురు చూడలేదని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు యూరియా కోసం రైతుల చెప్పులు లైన్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన వలన రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో సాగు చేస్తున్న రైతులు సాగుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కెసిఆర్ ప్రభుత్వంలో రైతుబంధు ఒకేసారి రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా ఆనాడు బటన్ నొక్కితే రైతులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. కానీ నేడు ఒక ఎకరానికి వేసి గొప్పలు చెప్పుకుంటారని, దీనిలో కూడా సగం మంది రైతుల ఖాతాల్లోకి జమ కాలేదని ఆయన అన్నారు. రైతును ఏడిపించిన ఏ ప్రభుత్వం ఉండలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్తారని అన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే, రైతుతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ ధర్నాలో పాసిబుల్ సభ్యుడు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఖమ్మం కమల్ రాజు లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడ చైర్మన్ బచ్చు విజయకుమార్, స్థానిక కార్పొరేట్ లు, రఘునాథపాలెం బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై అవగాహన పెంపొందించుకోవాలి

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** రోడ్ సేఫ్టీపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరీవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల పోలీసుల ఆధ్వర్యంలో గుంటూరుపల్లి గ్రామంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,తో కలిసి ఆయన పాల్గొని వంద హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉంటుందని, రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సరైంది కాదని, మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం కూడా నేరమని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతపై పలు సూచనలు చేస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం గుంటూరుపల్లి గ్రామం నుండి తిరుమలాపూర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై సందేశాలు విస్తృతంగా ప్రచారం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, చిట్యాల ఎస్ఐ సతీష్,మొగుళ్లపల్లి ఎస్ఐ సురేష్, టేకుమట్ల ఎస్ఐ అమూల్య, ప్రజాప్రతినిధులు, యువకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**సిద్దిపేట, ఏప్రిల్ 24 (నినాదం) :** మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలలో ముందుండాలనే ఉద్దేశంతోటి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకు వచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం సిగ్గుచేటని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి విమర్శించారు. సుమారు 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళల సంక్షేమం కోసం ఏనాడు పాటుపడకపోగా రాజ్యసభలో మహిళా బిల్లు చేసి లోక్సభలో వీగిపోయేలా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని ఆమె మండిపడ్డారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆమె తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నారీశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడారు. పుట్టబోయే బిడ్డను పురిటిలోనే తుంచి వేసినట్టు ఇండి కూటమి మహిళా బిల్లును పాస్ కాకుండా అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అని ఆమె విరుచుకుపడ్డారు. భారతీయ జనతా పార్టీ మైనారిటీలకు వ్యతిరేకమని కాంగ్రెస్ కూటమి ఎన్నో రకాలుగా దుష్ప్రచారం చేసినప్పటికీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు స్వేచ్ఛ వాయువులను ఇచ్చిందని ఆమె గుర్తు చేశారు. పేద మహిళలకు జన్ధన్ ఖాతాలను తెరిచి, ఆడపిల్లలు జన్మిస్తే పేటి పడావో బేటి బచావో, సుకన్య సమృద్ధి యోజన పథ కాలను తీసుకువచ్చి వారికి అండగా నిలిచిన ఘనత ప్రధాన నరేంద్ర మోడీ అన్నారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పల ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు శంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఇర్రి ఉమా రెడ్డి, పట్టణ అధ్యక్షులు బాసాంగారి వెంకట్ , సంతోష్, తొడుపునూరి వెంకటేశం పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ సైనికుల సంక్షేమ సంఘంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం) :** మాజీ సైనికులు,వారి కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ మాజీ సైనికులకు అందాల్సిన సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆస్తి పన్ను, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్,ఇళ్ల స్థలం, వ్యవసాయ భూములు తదితర పథకాలు తొందరగా అమలు కావడం లేదని తన దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆస్తిపన్ను విషయంలో మున్సిపల్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మొదటి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అని సంఘం జిల్లా అధ్యక్షుడు సూర హర ప్రసాద్ తెలిపారు. తమ సమస్యలను ప్రత్యేకంగా విన్నారన్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మధుసూదన్,సహాయ కార్యదర్శి రూపేష్ కుమార్,సలహాదారులు మోహన్, కోశాధికారి థామస్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ఆర్ కాలేజీ నిర్లక్ష్యానికి పరీక్షలకు దూరం?

అటెండెన్స్ లేదని హాల్ టికెట్ నిరాకరణ

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతోనే నష్టం జరిగిదంటూ

తల్లిదండ్రుల ఆగ్రహం

కెఎల్ ఆర్ కాలేజీ బస్సు ప్రమాదంలో తెగిన చేతి నరాలు

శస్త్ర చికిత్సతో విద్యార్థికి తప్పిన ప్రాణాపాయం

ప్రమాద సమయంలో వైద్య ఖర్చులు, పరీక్షలకు సహకరిస్తామని హామీ

పరీక్ష రాసేందుకు వీలు లేకపోవడంతో కన్నీరుమున్నీరైన వైనం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం) :** విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాసంస్థలు మానవత్వాన్ని మర్చిపోతున్నాయా..? కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాల మీదకు రాగా, మృత్యువుతో పోరాడి గెలిచింది. మూడు నెలలకు పైగా బెడ్ రెస్ట్‌లో ఉండగా, వైద్య ఖర్చులు, పరీక్షలకు అవకాశం కల్పిస్తామని ఇచ్చిన హామీని మరిచారా..? ఆ విద్యార్థినిని ఆదుకోవాల్సింది పోయి, పరీక్షల సమయంలో అటెండెన్స్ లేదన్న కారణంతో హాల్ టికెట్ నిరాకరించి ఆమె భవిష్యత్తును పాల్వంచలోని కెఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ అంధకారంలోకి నెట్టే ప్రయత్నం చేసిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కెఎల్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం తీరు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**కన్నీరు పెట్టిస్తున్న ఉదంతం..**

మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌కు చెందిన ఓ విద్యార్థిని కెఎల్ ఆర్ కాలేజీలో డిప్లొమా (ఈఈఈ) చివరి సంవత్సరం చదువుతోంది. మణుగూరు నుంచి కాలేజీకి నిత్యం బస్సులో రాకపోకలు సాగిస్తూ చదువులో మంచి ప్రతిభ సైతం కనబరిచేది. ఈ క్రమంలో జనవరిలో జరిగిన కెఎల్ ఆర్ కాలేజీ బస్సు రోడ్డు ప్రమాదం ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. చేతి నరాలు తెగిపోయి, ప్రాణాపాయ స్థితిలో ఉండగా వైద్యులు హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేసి కాపాడారు. ప్రస్తుతం ఆమె బెడ్ రెస్ట్‌లో ఉంటూనే, తన కెరీర్ పాడవకూడదని పరీక్షల కోసం సిద్ధమైంది.

**హామీ ఇచ్చి.. అంధకారం చేశారా..?**

విద్యార్థిని పరిస్థితిపై మూడు నెలల ముందే తల్లిదండ్రులు కాలేజీకి సమాచారం ఇచ్చారని వాపోతుండగా, "మేము చూసుకుంటాం.. పరీక్షలు రాయడానికి సహకరిస్తాం" అని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చినట్లు బాధిత కుటుంబం చెబుతోంది. తీరా హాల్ టికెట్లు రావాల్సిన సమయానికి "అటెండెన్స్ లేదు.. పరీక్షకు అనుమతి లేదు" అని ఫోన్ ద్వారా చెప్పడం కాలేజీ బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా నిలిచిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. , వాటిపై కనీసం పట్టించుకోలేదని, దీనిమూలంగా తమ బిడ్డ పరీక్షలు రాసేందుకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రణరంగంగా కాలేజీ ప్రాంగణం..**

కాలేజీ వద్ద శుక్రవారం హైడ్రామా చోటుచేసుకుంది. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ విద్యార్థిని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. వాగ్వాదం ముదరడంతో కాలేజీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. "ప్రమాదం జరిగినప్పుడు సమాచారం ఇచ్చామని, గత మూడు నెలలుగా అవసరమైన పత్రాలు యూనివర్శిటీకి పంపాలని కోరామని, అప్పుడు లేని అటెండెన్స్ సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది?" అని నిలదీశారు. ప్రతిభ గల విద్యార్థిని పట్ల కాలేజీ ఇంత కఠినంగా వ్యవహరించడంపై తోటి విద్యార్థులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి అనడానికి ఈ ఘటనే నిదర్శనమని పలువురు ఆరోపిస్తున్నారు. కేఎలఆర్ కాలేజీ బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అదే కాలేజీకి చెందిన విద్యార్థినిపై సానుభూతి చూపాల్సింది పోయి, ఆమె భవిష్యత్తును అంధకారం చేయడం ఏంటని స్థానికులు మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులైనా స్పందిస్తారా?**

యూనివర్సిటీ నిబంధనల ప్రకారం మెడికల్ గ్రౌండ్స్‌లో కొంత మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నా, కాలేజీ యాజమాన్యం సరైన సమయంలో ప్రతిపాదనలు పంపలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సాంకేతిక విద్యాశాఖ అధికారులు స్పందించి, ఆ విద్యార్థిని ఏడాది వృథా కాకుండా కాపాడాలని సర్వత్రా కోరుతున్నారు. కాగా బస్సు ప్రమాదంలో చేతి నరాలు తెగిపోయి, ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన విద్యార్థినికి అండగా నిలవాల్సిన యాజమాన్యం, ఆ విద్యార్థి పట్ల చేసిన నిర్లక్ష్యం మూలంగా భవిష్యత్తు అంధకారంగా మారడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి.

గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్

# కిట్లను అందజేసిన ఆవుల రాజన్న





**వెల్దుర్తి, ఏప్రిల్ 24 (నినాదం) :** నేడు మాసాయిపేట మండలం మాసాయిపేట, కొప్పులపల్లి, అచ్చంపేట్, హకీంపేట్, బొమ్మారం, పోతన్ పల్లి, నాగ్సన్ పల్లి, చెట్ల తిమ్మాయిపల్లి, నడిమి తండా గ్రామాల గర్భిణీ స్త్రీలకు సుమారుగా 100 మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, రాజన్న ఫౌండేషన్ చైర్మన్, ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని, గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం, తీసుకోవడం ద్వారా, తల్లి మరియు శిశువు ఆరోగ్యం, బాగుంటుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గర్భిణీ స్త్రీల పట్ల, ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడడం, మన అందరి బాధ్యత, అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, అవసరమైన వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ్ కుమార్ సుంక మహేష్‌ల తొలగింపు

టిడబ్ల్యూజేఎఫ్ వెల్లడి

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 24(నినాదం):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఌఔజీఫీ ) పెద్దపల్లి జిల్లా యూనియన్ నుండి పోగుల విజయ్ కుమార్ పెద్దపల్లి సుంక మహేష్ సుల్తానాబాద్ లను తొలగిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ నుంచి తొలగింపబడిన సోమయ్య కు చెంచాగిరి చేస్తూ యూనియన్ తలపెట్టిన కార్యక్రమాలకు రాకుండ రాష్ట్ర కమిటీ నిర్ణయాలకు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న విజయ్ కుమార్, సుంక మహేష్ లను తొలగిస్తూ వీరి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర కార్యవర్గం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని,నేటి నుండి టిడబ్ల్యూజేఎఫ్ కు పోగుల విజయ్ కుమార్ కు సుంక మహేష్ లకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటా

ఎస్సీ, ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24(నినాదం) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నేరేడ్ మెట్ సైనిక్‌పురిలోని వివాహ భోజనంబు హోటల్‌లో శుక్రవారం నేషనల్ ఎస్సీ, ఎస్టీ, హబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్థాయిలో ఇంట్రెప్రెనేర్ అవేర్నెస్, మార్కెట్ యాక్సెస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ఎస్సీ, ఎస్టీ యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని, విద్య, వైద్య రంగాల్లో ముందుండి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తాము ఎదుగుతూ ఇతరులను కూడా ఎదిగించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో కొత్త మార్పుకు నాంది పలుకుతాయని, వ్యాపారం అనేది కేవలం ఆదాయ మార్గం మాత్రమే కాకుండా, స్వాభిమానానికి, ఆత్మనిర్భరతకు, సామాజిక మార్పుకు దారి తీసే శక్తిగా నిలుస్తుందని, ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను కల్పించే నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, బ్యాంకులు, మరియు ఇలాంటి వేదికలు యువ పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐసీసీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు నల్ల బాబు, జోనల్ మేనేజర్ సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్‌హెచ్ఓ సురేష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎల్‌డీఎం మేనేజర్ శివప్రసాద్, ఏ.డి. జయంతి, లంబోధర్ మిశ్రా (ఏజీఎం ఆఫ్ ఎస్ఎంఈ), వెంకటేశ్వరరావు, అబ్దుల్ ఖాదర్,ప్రతినిధులు సహదేవ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, మురుగేష్ , శివకుమార్ గౌడ్, చిన్నం శ్రీనివాస్, హేమంత్ పటేల్, సుమన్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై జోనల్ కమిషనర్‌తో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్



**రామచంద్రపురం, ఏప్రిల్ 24 (నినాదం) :** ఈరోజు గచ్చిబౌలి లో ఉన్న జోనల్ కమీషనర్ కార్యాలయంలో ఈరోజు రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ని కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్ మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న 2000 గజాలలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా సుమారు 3.50 కోట్లతో కాకతీయ నగర్ థీమ్ పార్క్ పనులు చేయించి,తాజా మాజీ మేయర్ తో కలిసి ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది.అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే, హెచ్ఎండిఏ విభాగం ద్వారా పనులు చేపట్టడం వల్ల నూతనంగా ఏర్పాటు అయిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ద్వారా కరెంటు మీటర్,వాచ్మెన్ ఇతర ఇతర పనులు కొరకు హెచ్ఎండిఏ నుంచి సిఎంసి కి పార్క్ హ్యాండోవర్ చేసుకుని పైన పేర్కొన్న పనులు అన్ని చేయిస్తే ప్రజలకు పార్క్ ను అందుబాటులో ఉంచుతాం అని జెడ్సి కి తాజా మాజీ కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది. జెడ్సి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.వారితో నరేంద్ర బాబు,రాములు,రమేష్,ధనసిరి ప్రకాష్ పాల్గొన్నారు.

# ఐదు రోజుల అవగాహన సదస్సు వార్డు సభ్యులు విజయవంతం

ఎంపీడీవో చేతుల మీదుగా

సర్టిఫికెట్ అందుకున్న వార్డు సభ్యులు



**చేగుంట, ఏప్రిల్ 24 (నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలో ని రైతు వేదిక కార్యాలయంలో వార్డు సభ్యుల ఐదు రోజుల అవగాహన సదస్సు లో పాల్గొని ప్రజల పట్ల, గ్రామాలలో అభివృద్ధి ఎలా చేయాలి, పరిసరాలను ఎలా శుభ్రత పాటించాలి, గ్రామపంచాయతీలో నిధుల పట్ల, కాలనీలో వార్డుల వారిగా ఎలా ఎదగాలి వార్డు సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాలి ప్రతి వార్డు సభ్యుడు అతని కాలనీ లో ఎలాంటి పనులు ఉన్నాయని అవగాహన కలిగి ఉండాలని సదస్సులో పాల్గొని ఐదు రోజుల అవగాహన సదస్సు విజయవంతం చేసుకుని మాసాయిపేట మండలం ఎంపీడీవో విగ్నేశ్వర్ చేతులమీదుగా సర్టిఫికెట్స్ వివిధ గ్రామాల వార్డు సభ్యులు అందుకున్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24( నినాదం):** మల్కాజిగిరి నియోజకవర్గం లోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక్ నగర్ లోని రైల్వే ట్రాక్ సమీపంలో పాదాచారులు, ప్రయాణికులు, సామాన్య ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చలివేంద్రంను ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఈ చలివేంద్రం ద్వారా రోజువారీగా ప్రయాణించే కార్మికులు, స్థానిక ప్రజలు, పాదాచారులు తాగునీటి సౌకర్యాన్ని పొందుతూ వేసవి తాపాన్ని తట్టుకునేలా సహాయం అందించబడు తుందని, చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన బిఆర్ఎస్ వినాయక నగర్ డివిజన్ సీనియర్ నాయకులు తులసి సురేష్ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, జేపీసీ వెంకన్న, సురేష్, శేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, చందు, పేపర్ శీను, బాలకృష్ణ, హేమంత్ రెడ్డి, హేమంత్ పటేల్, రాజు, సాయి సాగర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు?

సంపాదకీయం

ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చులకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పుడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్పు కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతునన్నారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివ□ద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల వి□ద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీని కితోడు ఉచిత పథకాలు రాష్టా□ల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్టా□లు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆరఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తెలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మ□తి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్టా□లను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివ□ద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హావి□లు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై ద□ష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించచుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివ□ద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.

### రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా

# అక్రిడిటేషన్ల జారీకి కుట్ర




**జీవో 252 బుట్ట దాఖలు చేస్తున్న సమాచార శాఖ**

**పెద్ద పత్రికలకు ఉదారత చిన్న పత్రికలపై వేటు**

**జీవో ఇష్టం వచ్చినట్లు మార్చే అధికారం ఎవరిచ్చారు?**

**జీవో ప్రకారం అక్రిడిటేషన్లు ఇవ్వకపోతే న్యాయపోరాటం తప్పదు**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్**




**కరీంనగర్, ఏప్రిల్, 24(నినాదం):**

రాష్ట్రంలో జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ పూర్తి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు.

అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 అపహాస్యం పాలవుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక సంఘానికి సంబంధించిన నేతల ఒత్తిళ్లకు తలవొగ్గిన సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సాక్షాత్తు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కడం ఎంత మేరకు సమర్థనీయం కాదన్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం జారీ చేసే అక్రిడిటేషన్లకు సంబంధించి జరిపిన సమావేశాలలో ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా నిర్ణయాలు జరిగాయని, జీవోకు విరుద్ధంగా జారీ చేసే అక్రిడిటేషన్ల ప్రక్రియను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు.

అక్రిడిటేషన్ జీవో కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా, అందులో మార్పులు చేర్పులు చేసే అవకాశం, అధికారం రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీకి, సమాచార శాఖ కమిషనర్ కు, మీడియా అకాడమీ చైర్మన్ కు లేదని కరుణాకర్ స్పష్టం చేశారు.

అలా మార్పులు చేసే అవకాశం లేనప్పుడు రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో జీవో కు విరుద్ధంగా నిర్ణయాలు ఎందుకు జరిగాయని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో అక్రిడిటేషన్ల ప్రక్రియ జీవో ఎంఎస్ 252 ఆధారంగానే జరుగుతున్నదా? అలా అయితే, ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ ఆమోదిత సర్క్యులేషన్ సర్టిఫికేట్లు లేని పెద్ద (BIG) మధ్య తరహా (MEADIUM) వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లు ఎలా మంజూరు చేయబడుతున్నాయని, దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారులపైనే ఉందన్నారు.

జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం, పెద్ద పత్రికల కేటగిరి లోని దినపత్రికలు ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ సర్క్యులేషన్ సర్టిఫికెట్ సమర్పించకపోతే, ఏ ప్రాతిపదికన వాటికి అక్రిడిటేషన్లు ఇవ్వబడుతున్నాయో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పెద్ద,మధ్యతరహా వార్తాపత్రికలతో పోలిస్తే చాలా తక్కువగా అక్రిడిటేషన్లు పొందుతున్న చిన్న వార్తాపత్రికలకు మాత్రమే సదరు జీవోను వర్తింప చేయడం చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం చేసినట్లేనని ఆయన అన్నారు.

జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ 25000 కంటే ఎక్కువ ఉంటే ఏబీసీ/పీజీఆర్ఐ/ఆర్ఎన్ఐ ఆమోదిత ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు.

సదరు జీవోను ఉల్లంఘిస్తూ, అక్రిడిటేషన్ కమిటీ పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లను ఆమోదించినట్టుగా తమకు సమాచారం ఉందన్నారు.

జీవో ఎంఎస్ 252ను ఉల్లంఘించి, దానికి వ్యతిరేకంగా ఆమోదాలు ఇచ్చే అధికారం అక్రిడిటేషన్ కమిటీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు.

జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ సర్టిఫికేట్‌ను ధృవీకరించుకోకుండా, పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు ఏ ప్రాతిపదికన అక్రిడిటేషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు.

కొన్ని పెద్ద,మధ్యతరహా వార్తాపత్రికలు డీఏవీపీ/సీబీసీలో అతి తక్కువ సర్క్యులేషన్‌ను చూపిస్తూ, సమాచార శాఖలో మాత్రం ప్రకటనల రేట్లు, అక్రిడిటేషన్ ప్రయోజనాల కోసం అంతకు పెద్ద సంఖ్యలో సర్క్యులేషన్ వివరాలు చూపిస్తున్నాయన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఏజెన్సీలకు వేర్వేరు సర్క్యులేషన్‌ను చూపిస్తూ మోసం చేస్తున్న పత్రికల విషయంలో సమాచార శాఖ నిబంధనలు ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు.

## ఆకర్శణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

**నాలుగు నెలల్లో ఒక్కటి మాత్రమే జారీ**

**అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హాళవార్డ్ లుట్నిక్**

వాషింగ్టన్<:
అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హాళవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

# చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

**ఏప్రిల్ 25...**
**ప్రపంచ మలేరియా దినోత్సవం**

**ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా అనే పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశం.**

5వేల సంవత్సరాల క్రితం నుండే మలేరియా మానవ జాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకుని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు.

1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అల్జీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్త కణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్ట మొదటిసారిగా ప్రపంచానికి చాటి చెప్పాడు. దీని వలన, తరువాత కనుక్కున్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది.

మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు.




మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్నజీవిని కలిగి వున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ...ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి.

దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి.దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది.

చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించ వచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు.

1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గింసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు.

మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి.

## కేరళను రారెత్తిస్తున్న ఎండలు

**గతంలో ఎప్పుడూ లేనంతగా ఉష్ణోగ్రతలు**

**స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం**

తిరువనంతపురం :
కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్`19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించ నున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల ద□ష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

# రేడియో ఆవిష్కర్త మార్కొని



**ఏప్రిల్ 25... గుగ్లి ఎల్మో మార్కొని జయంతి**

**గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 - 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెడ్రినాండ్ బ్రాన్ తో కలసి వైర్‌లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్‌లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనమైన విజయాన్ని సాధించాడు.**

రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి.

మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్‌సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు.

లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు.18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు.

1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం.

బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు.

ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది.

మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు.

క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేరవేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే.

వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా SOS సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది.

1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు.

మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలోకెల్లా తొలి ప్రసార కేంద్రం (broad casting station) పిట్స్‌బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి.

1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు.1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది.

బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది.

1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# జిమ్ కి వెళ్లే టైమ్ లేదా?

## మీ ఫిట్‌నెస్ కష్టాలకు చెక్ పెట్టేయండి ఇలా....

**రోజంతటికీ ఒకేసారి వ్యాయామం చేసే బదులు, రోజంతటా చిన్న చిన్న విరామాలలో శారీరక శ్రమ చేయడమే ఈ పద్ధతి ఉద్దేశ్యం. ఒక 45 నిమిషాల జిమ్ సెషన్ కోసం వేచి చూసే బదులు, రోజూ చేసే పనుల మధ్యలోనే ఒకటి లేదా రెండు నిమిషాల పాటు వేగంగా నడవడం, మెట్లు ఎక్కడం లేదా స్ట్రెచింగ్ చేయడం వంటివి చేయాలి.**





ఫిట్‌నెస్ అనేది మన దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉండాలి తప్ప అది ఒక భారంగా అనిపించకూడదు. పక్కా ప్రణాళిక లేకపోయినా పర్వాలేదు, రోజంతా మీరు ఎంత ఎక్కువగా శారీరక కదలికలు కలిగి ఉంటే మీ ఆరోగ్యానికి అంత మేలు జరుగుతుంది. మీ దినచర్యలో ఒక్క చిన్న అడుగుతోనే మీ ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభించండి.

జీవనశైలిలో చిన్న మార్పులు

వ్యాయామం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించలేని వారికి 'విల్మా' (ఎఅస్త్రశీతీశిబం ×శ్వతీఎశ్వత్ నాఅటవర్‌ఎశ్రీవ న్రాష్ట్రఎంఅష్మశ్రీ ాబాచ్ఙఅజశ్ఎ) అనే కాన్సెప్ట్ బాగా ఉపయోగపడుతుంది. అంటే మనం రోజువారీ చేసే పనులనే కాస్త వేగంగా చేయడం ద్వారా వ్యాయామంగా మార్చుకోవచ్చు. ఉదాహరణకు, లిఫ్ట్ బదులు మెట్లు ఎక్కడం, బస్సు లేదా మెట్రో దిగేటప్పుడు ఒక స్టాప్ ముందే దిగి వేగంగా నడవడం, ఇంటి పనులను చురుగ్గా చేయడం వంటివి ఇందులో భాగం. ఈ చిన్నపాటి ప్రయత్నాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు స్టామినాను పెంచడంలో సహాయపడతాయి.

గంటల తరబడి కూర్చోవడం..

రోజూ 30 నిమిషాలు జిమ్ చేసినప్పటికీ, మిగిలిన రోజంతా ఒకే చోట కూర్చుని ఉండటం వల్ల ఆ వ్యాయామం తాలూకు పూర్తి ప్రయోజనం లభించదు. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం వల్ల మెటబాలిజం నెమ్మదిస్తుంది. అందుకే ఆఫీసులో పనిచేసేవారు ప్రతి గంటకు ఒకసారి లేచి నిలబడటం, లంచ్ బ్రేక్‌లో చిన్న నడక సాగించడం, ఫోన్ మాట్లాడేటప్పుడు నడుస్తూ మాట్లాడటం వంటి అలవాట్లు చేసుకోవాలి. ఈ చిన్న మార్పులు దీర్ఘకాలంలో మనల్ని ఎంతో ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా జిమ్?కి వెళ్లడానికి భయపడే వారికి, వృద్ధులకు ఈ 'ఎక్సర్‌సైజ్ స్నాకింగ్' ఒక గొప్ప వరం. దీనికి ఎటువంటి ఖర్చు, పరికరాలు అవసరం లేదు.

## మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా గరిగంటి లింగమూర్తి



**జమ్మికుంట ఏప్రిల్ 24 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా యువ నాయకుడు గరిగంటి లింగమూర్తి ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా మత్స్య శాఖ అధికారి సంధ్యారాణి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా లింగమూర్తిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా చిలుక రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా ఇలవేణి మహేష్ డైరెక్టర్లుగా చిలుక శ్రీనివాస్ గరిగంటి సంపత్ గరిగంటి స్వామి గరిగంటి సంపత్ మండల రాజయ్య గరిగంటి సుధాకర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రశాంతమైన వాతావరణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ముదిరాజ్ కుల బంధువులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడతామని మత్స్య శాఖ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

### సమ్మర్లో చుట్టాలకు

# ఈ డ్రింక్ బెస్ట్..

ఫ్రూట్స్ మిక్స్, సబ్జా జ్యూస్ రెసిపీకి కావాల్సిన పదార్థాలు: ఒక టేబుల్ స్పూన్ సబ్జా గింజలు, ఒక గ్లాస్ పాలు లేదా నీరు, అర కప్పు మామిడి ముక్కలు, ఒక కప్పు అరటి ముక్కలు, అర కప్పు ఆపిల్ ముక్కలు, అర కప్పు పుచ్చకాయ ముక్కలు, రెండు టేబుల్ స్పూన్స్ తేనె, ఒక కప్పు ఐస్ క్యూబ్స్ , అర టేబుల్ స్పూన్ యాలకుల పొడిని తీసికోవాలి.

ముందుగా సబ్జా గింజలు , ఫ్రూట్స్ ను ఇలా చేసుకోవాలి: ముందుగా సబ్జా గింజలను ఒకసారి నీటిలో కడిగి కనీసం 20 నిమిషాల పాటు నానబెట్టాలి. అవి నీటిలో నానిన తర్వాత అవి పెద్దగా అవుతాయి. అరటి, ఆపిల్, పుచ్చకాయ , మామిడి పండ్లను తీసుకుని వాటిని క్లీన్ చేసి చేసి ముక్కలుగా పెట్టుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తగా అయ్యే వరకు పట్టుకోవాలి.

ఇలా ఫ్రూట్స్ , సబ్జా గింజలను జ్యూస్ లాగా పట్టుకోవాలి: మిక్సీ పట్టుకున్న పండ్ల జ్యూస్ లో పాలను పోసి రెండో సారి కూడా మళ్లీ పట్టుకోవాలి. దీని వలన జ్యూస్ మంచిగా అవుతుంది. ఈ జ్యూస్‌ను ఒక చిన్న పాత్రలో పోసి, సబ్జా గింజలను దీనిలో పోసి మిక్స్ అయ్యేలా కలపాలి. ఇవి వేస్తె వేడి కూడా తగ్గుతుంది.

చివర్లో వీటిని ఇలా గార్నిష్ చేసుకుని తాగాలి: దీనిలో తేనె , అర టేబుల్ స్పూన్ యాలకుల



పొడి కూడా జ్యూస్ లో బాగా కలుపుకోవాలి. ఇక చివర్లో ఐస్ క్యూబ్స్ కూడా వేసి చల్లగా తాగడమే. ఈ విధంగా చేసిన ఫ్రూట్స్ మిక్స్ సబ్జా జ్యూస్ ఎండాకాలంలో తాగితే బాడీ మొత్తం రిఫ్రెషింగ్ అవుతుంది కాబట్టి మిస్ చేయకుండా తాగండి.

ఈ జ్యూస్ తాగితే ఎన్ని లాభాలు తెలుసా? ఇది తాగితే బాడీలో ఉన్న వేడిని తగ్గిస్తుంది. అలాగే, డీహైడ్రేషన్ కూడా తగ్గిస్తుంది. ఇంకా జీర్ణక్రియ పనితీరును కూడా ఇది మెరుగుపరుస్తుంది. వేసవిలో ఇంకా శక్తిని ఇస్తుంది. కాబట్టి మీరు కూడా మీ ఇంట్లో చేసుకుని తాగండి. మీకు షుగర్ ఉంటే తేనెను వేసుకుని తాగండి. దీనిని ఉదయం లేదా మధ్యాహ్నం తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.

# అశ్వగంధ ఆకులు వాడుతున్నారా?

## ఆయుర్వేద మూలికపై వచ్చిన కొత్త రూల్స్ గురించి తెలుసా

అశ్వగంధ.. ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రత్యేకత గురించి మనందరికీ తెలిసిందే. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మంచి నిద్ర కోసం ప్రపంచవ్యాప్తంగా చాలామంది అశ్వగంధ సప్లిమెంట్లను వాడుతున్నారు. అయితే, పెరుగుతున్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం (FSSAI) కీలకమైన హెచ్చరికను జారీ చేసింది. అశ్వగంధ ఉత్పత్తుల తయారీలో ఏ భాగాలను వాడాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.



**ఆకులు ఎందుకు వాడకూడదు?**

అశ్వగంధ వేర్లు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా వాడుకలో ఉన్నాయి. కానీ ఆకులు, కాడలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకుల్లో ఆల్కలాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి, ఇవి మన జీర్ణవ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా కాలేయంపై విషప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం అశ్వగంధ ఆకుల వాడకంపై నిషేధం విధించింది. కంపెనీలు తమ ఉత్పత్తుల ప్యాకెట్ల మీద ఏ భాగాన్ని వాడారో స్పష్టంగా పేర్కొనాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశించింది. చాలా బ్రాండ్లు కేవలం 'అశ్వగంధ' అని మాత్రమే రాస్తున్నాయని, ఇది వినియోగదారులను అయోమయానికి గురిచేస్తుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మోతాదు మించితే ముప్పే!**

అశ్వగంధ ఔషధ గుణాలు కలిగిన మూలిక కాబట్టి, దానిని ఆహారంలా ఎంతపడితే అంత తీసుకోకూడదు. సాధారణంగా రోజుకు 300 నుండి 600 మి.గ్రా మోతాదు మాత్రమే సురక్షితమని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఒకవేళ 1000 మి.గ్రా కంటే ఎక్కువ మోతాదు తీసుకుంటే వికారం, డయేరియా వంటి జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే



తల్లులు మరియు ఇతర మందులు వాడుతున్న వారు అశ్వగంధను వైద్యుల సలహా లేకుండా అస్సలు వాడకూడదు.

మీరు ఏదైనా అశ్వగంధ సప్లిమెంట్‌ను కొనేటప్పుడు అది వేర్లతో తయారైందా లేదా అనేది ఖచ్చితంగా గమనించండి. ఏ ఆరోగ్య ప్రయోజనం కోసమైనా దీనిని 8 నుండి 12 వారాల కంటే

### పర్యావరణ హితమైన

# పక్షులు పెంగ్విన్స్... !

## నేడు "ప్రపంచ పెంగ్విన్ దినోత్సవం" సందర్భంగా)

చూపులకు అందంగా, నలుపు తెలుపుల సమ్మిళిత వర్ణాలతో బొద్దుగా, ముద్దుగా కనిపించే ఎగురలేని అమాయక పెంగ్విన్ జల పక్షుల సంఖ్య రోజు రోజుకు తరుగుతూ అంతరించే అంచున ఉన్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించడం ఒక జీవవైవిధ్య విఘాత హెచ్చరికగా భావించాలి. అన్ని రకాల జీవజాతుల మనుగడతోనే మానవాళి పర్యావరణ హిత ఉజ్వల భవిత ఆధారపడి ఉందని మనకు తెలుసు. పెంగ్విన్ అనబడే నీటిలో నివసించే పక్షులు అధికంగా దక్షిణ అర్థగోళం(సదరన్ హెమిస్పియర్)లో సహజంగా కన్పిస్తాయి. పెంగ్విన్‌లలో దాదాపు 20 రకాల జాతులు ఉన్నాయి. వీటిలో అతి పెద్ద రకాలను 'ఎంపెరర్ పెంగ్విన్'లుగా, అతి చిన్న జాతి పెంగ్విన్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తీరప్రాంతాల్లో కనిపిస్తాయి. వీటి సహజ నలుపు తెలుపు వర్ణాలు సముద్ర జలాల్లో వీటిని వేటాడే జీవుల నుంచి కనిపించకుండా (క్యామోఫ్లాజ్) ఉండడానికి దోహదపడతాయి.

**పెంగ్విన్ పక్షుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందా !**

పక్షుల వర్గంలో ఉన్న పెంగ్విన్‌లు ఎగురలేనప్పటికీ అద్భుతంగా ఏకధాటిగా 60 మైళ్ల వరకు తమ రెక్కల సహాయంతో ఈదడం, 530 మీటర్ల లోతు వరకు డైవింగ్ చేయగలవు. వేగంగా ఈదగల 'జెండా పెంగ్విన్'లు గంటకు 35 కిమీ దూరం ప్రయాణం చేయగలవు. పెంగ్విన్ పక్షి జాతులను కాపాడుకోవడానికి సామాన్య జనాల్లో అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 25 ఏప్రిల్ రోజున "ప్రపంచ పెంగ్విన్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. మానవ కదలికలు లేని ప్రదేశాల్లో స్వేచ్ఛగా జీవించే పెంగ్విన్ పక్షుల మనుగడ కాలక్రమంలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. పర్యావరణ కాలుష్యం, భూతాపం, ప్రతికూల వాతావరణ మార్పులు, అతిగా చేపలు పట్టడం, అవి నివసించే ప్రాంతాల్లో మానవ కదలికలు పెరగడం, మానవ అనవసర కదలికలతో పెంగ్విన్ పక్షుల ఉనికి ప్రమాదంలో పడుతున్నది. పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించడానికి పెంగ్విన్ పక్షుల విచిత్ర ప్రవర్తనలు గమనించడం జరుగుతుంది.

**పెంగ్విన్ అవగాహన దినం కార్యక్రమాలు:**

ప్రపంచ పెంగ్విన్ దినోత్సవం–2026 వేదికగా పెంగ్విన్ పక్షుల గూర్చి వివరాలను తెలుసుకోవడం, వాటి పరిరక్షణకు పటిష్ట



కార్యాచరణ రూపొందించి అమలు పరిచే చర్యలను వివరించడం, వాటికి సంబంధించిన వీడియోలను చూడడం, విద్యాలయాల్లో ఈ అరుదైన, అందమైన పక్షుల గూర్చి పోటీలు నిర్వహించడం, సమీప జంతు ప్రదర్శనశాలలకు వెళ్లి పెంగ్విన్ పక్షులను చూసి అబ్బురపడడం, వాతావరణ ప్రతికూల మార్పుల దుష్ప్రభావాలను వివరించడంతో కొనసాగాలి. దశాబ్దాలుగా మానవ తప్పిదాలతో పెంగ్విన్‌ల సంఖ్య గణనీయంగా పడిపోతున్నది. అరుదైన ఈ జాతి పక్షులను రక్షించేందుకు ప్రతి ఏటా 20 జనవరి రోజున పెంగ్విన్ అవగాహన దినోత్సవాన్ని కూడా నిర్వహించడం జరుగుతున్నది.

ఈ విపరీత ప్రవర్తనలు ఇలాగే కొనసాగితే పెంగ్విన్‌లను ప్రత్యక్షంగా చూడడం మరిచి వీడియోలు, ఫోటోల్లో మాత్రమే చూసి తృప్తిపడే రోజులు రావద్దని, జీవ వైవిధ్య వ్యవస్థలను కాపాడడమే సురక్షిత మానవ మనుగడకు పునాది అని తెలుసుకుందాం, సౌందర్యరాశి అయిన పెంగ్విన్ పక్షులను అక్కున చేర్చుకుందాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## మొబైల్ వాడేవారికి షాకింగ్ న్యూస్..
## భారీగా పెరగనున్న రీఛార్జ్ ధరలు.. ఎంతంటే..?

మొబైల్ ఫోన్లు వాడేవారికి షాకింగ్ న్యూస్. రీఛార్జ్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే ఎయిర్‌టెల్ రీఛార్జ్ ధరలను అమాంతం పెంచగా.. ఇప్పుడు వొడాఫోన్ ఐడియా కూడా ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది.

మొబైల్ రీఛార్జ్ టారిఫ్ ధరలను ఒక్కసారిగా పెంచుతున్నట్లు వెల్లడించింది. అయితే ఎంత పెంచుతారు..? ఎప్పటినుంచి పెంచుతారు? అనేది మాత్రం ప్రకటించలేదు. అయితే నామమాత్రంగానే పెంచుతామని వొడాఫోన్ ఐడియా స్పష్టం చేసింది.

ఎయిర్‌టెల్ ఇప్పటికే రీఛార్జ్ ధరలను పెంచగా.. వొడాఫోన్ ఐడియా కూడా అదే బాట పట్టింది. ఎయిర్‌టెల్ ఇటీవల టారిఫ్ ధరలను 4 నుంచి 5 శాతం పెంచింది. ఇప్పుడు వొడాఫోన్ ఐడియా కూడా అదే మొత్తంలో పెంచే అవకాశముందని తెలుస్తోంది. దీంతో మొబైల్ యూజర్లపై అదనపు భారం పడనుందని చెప్పవచ్చు. వొడాఫోన్ ఐడియా ఎంత పెంచుతుందనేది చూడాలి.

అయితే ఈ ఏడాది రీఛార్జ్ ధరలు మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. దీంతో మొబైల్ ఉపయోగించేవారిపై అదనపు భారం పడనుంది. దాదాపు ఈ ఏడాది 15 శాతం మేర రీఛార్జ్ ధరలను కంపెనీలు పెంచే అవకాశముందని టెలికాం రంగ నిపుణులు చెబుతున్నారు. 15 శాతం అంటే మొబైల్ యూజర్లుకు ఈ ఏడాదిలో పెద్ద షాక్ తగలనుందని చెప్పవచ్చు. దీంతో సామాన్యులకు ఇది గుదిబండగా మారనుంది.




ఎయిల్‌టెల్ పాపులర్ రీచార్జ్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 84 రోజుల వ్యాలిడిటీ గల ప్లాన్ల ధరలు పెరిగాయి. ఇప్పటివరకు రూ.859కి లభించే రీఛార్జ్ ప్లాన్ ఏకంగా రూ.899కి చేరుకుంది. దీంతో అదనంగా రూ.50 భారం యూజర్లపై పడనుంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకండానే ఎయిర్‌టెల్ ధరలను పెంచింది.

ఇక వొడాఫోన్ ఐడియా స్వల్ప మొత్తంలోనే పెంచుతామని తెలిపింది. ఈ కంపెనీలో కేంద్రానికి 49 శాతం వాటా ఉంది. ఈ విషయాన్ని సీఈఓ అభిజిత్ కిశోర్ ప్రకటించారు. ప్రస్తుతం కంపెనీ పనితీరుపై తాము నమ్మకంతో ఉన్నామని, సబ్ స్క్రైబర్ల సంఖ్య మరింత పెరిగిందని అన్నారు. మార్చిలో లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లు వచ్చినట్లు స్పష్టం చేశారు.

## సైబర్‌క్యాబ్ ఉత్పత్తిని ప్రారంభించిన టెస్లా..
## ఈ కారుకు నో స్టీరింగ్, నో పెడల్స్!

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రముఖ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. అటానమస్ రోబోట్యాక్సీ సేవల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులోభాగంగా స్టీరింగ్, పెడల్స్ లేని రోబో ట్యాక్సీ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'సైబర్ క్యాబ్' కార్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ కారులో కేవలం రెండే సీట్లు ఉంటాయి. దీనికి సంబంధించి 38 సెకన్ల ప్రమోషనల్ వీడియోను కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ పోస్ట్ చేశారు. ఈ వీడియోలో డ్రైవర్‌లెస్ సైబర్‌క్యాబ్ ఎలా పనిచేస్తుందో వివరించారు. ఫ్యాక్టరీ నుంచి రోడ్డు పైకి వచ్చిన క్యాబ్.. డ్రైవర్ అవసరం లేకుండా దానంతట అదే పరుగులు పెట్టడం చూపించారు. గిగా టెక్సాస్‌లో ఈ సైబర్‌క్యాబ్ ఉత్పత్తిని చేపడుతున్నారు.

టెస్లా తన వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. టెస్లా రోబోట్యాక్సీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రైడ్‌ను బుక్ చేస్తే ఇంటి ముందుకువచ్చి ఆగుతుంది. అందులో ఎక్కగానే గమ్యస్థానానికి చేరుస్తుంది. ఇందులో డ్రైవర్ అవసరం ఉండదు. ట్యాక్సీ సేవల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టే ఉద్దేశంతో దీన్ని తీసుకొస్తోంది. అమెరికాలోని ఆస్టిన్, టెక్సాస్‌లో ఎర్లీ యాక్సెస్ కింద మోడల్ వై ద్వారా రోబో ట్యాక్సీ సేవలను టెస్లా అందిస్తోంది. త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు టెస్లా వెల్లడించింది. ఇందులోభాగంగా 2024లో 'సైబర్ క్యాబ్'ను పరిచయం చేశారు. తాజాగా వీటి ఉత్పత్తిని మొదలుపెట్టారు.




## భారీనష్టాల్లో ముగిసిన సూచీలు..
## 4 లక్షల కోట్లు ఆవిరి

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా– ఇరాన్ మధ్య చర్చలపై అనిశ్చితి, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రూపాయి క్షీణత, ఎఫ్ఐఐల విక్రయాలు దేశీయ సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో బెంచ్‌మార్క్ సూచీలు వరుసగా మూడో రోజూ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా పతనం కాగా.. నిఫ్టీ 24 వేల పాయింట్ల దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు క్షీణించి రూ.461 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,483.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,664) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,403.87 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 982.71 పాయింట్ల నష్టంతో 76,681.29 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 275.10 పాయింట్ల నష్టంతో 23,879.95 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.25గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4681 డాలర్ల వద్ద



ట్రేడవుతోంది.

**అంచనాలు సవరించిన జేపీ మోర్గాన్**

ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జేపీ మోర్గాన్ భారత స్టాక్ మార్కెట్ రేటింగ్‌ను 'ఓవర్ వెయిట్' నుంచి 'న్యూట్రల్'కు తగ్గించింది. మార్కెట్‌లో పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బేరిష్ ట్రెండ్ కొనసాగితే నిఫ్టీ–50 20,500 పాయింట్లకు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుత స్థాయిల నుంచి సుమారు 15 శాతం క్షీణించొచ్చని పేర్కొంది. సానుకూలతలు ఉంటే 30 వేల పాయింట్లకు చేరుకోవచ్చని పేర్కొంది. గతంలో బుల్ ట్రెండ్ 33 వేలు ఉండగా.. బేస్ 30వేలు, బేరిష్ 24వేలు పాయింట్లుగా ఉండొచ్చని జేపీ మోర్గాన్ అంచనా వేసింది.

# అక్రమ ఇసుక, చెరువు మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 24 (నినాదం) :** జిల్లాలో అక్రమ ఇసుక, చెరువుల మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌లోజిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంయు క్తంగా ఆర్డీఓలు తహసిల్దారులు డీఎస్పీలు ఎంపీడీవోలు, ఎస్-ఎస్‌వోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా పర్మిషన్ లేకుండా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. చెరువుల నుండి మట్టి తీస్తే కూడా అనుమతి లేకుండా చేస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అవసరాల కోసం మట్టి తీసుకోవాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మేరకు ఇసుకను లీగల్‌గా అందుబాటులో ఉంచాలని, కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లను ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. అనేశ్వరం గుట్ట చెరువు, కనగల్లు తిమ్మన్నగూడెం చెరువుల వద్ద అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం,రవాణాతో అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే వేములపల్లి మండలం బొమ్మకల్లు, రావులపెంట ప్రాంతాల్లో కొత్తగా రెండు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. దేవరకొండ లో కూడా ఇసుక రీచ్ అవసరాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ అక్రమ తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా లేదా మట్టి తవ్వకాలు కనిపిస్తే వెంటనే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సంబం ధిత వాహనాలను సీజ్ చేసి, నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజల అవసరాల దృష్ట్యా ఇసుక సరఫరా పూర్తిగా చట్టబద్ధంగా జరగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో . రెవిన్యూ అదనపుకలెక్టర్ జె శ్రీనివాస్. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. మైనింగ్ జిల్లా అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు




## రైతులకు ఇబ్బందులు లేకుండా
# ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో యాసంగి రబీ ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మరియు సంస్థ ఆధ్వర్యంలో రెవిన్యూ, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, తూనికలు కొలతలు, కార్మిక శాఖ, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు తదితరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని తూకం అవగానే ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తూకం వేసిన తర్వాత వెంటనే ట్రక్ షీట్ ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. తాను ప్రతి కొనుగోలు కేంద్రం తిరుగుతూ రైతులతో ముఖాముఖి అవుతున్నానని రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలు మీ దృష్టికి తెస్తున్నానని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల నిర్వహకులు నెలరోజులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు . అందరి సమన్వయం సహకారంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం అవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని, దీని ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రద్దీని నియంత్రించవచ్చని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు రవాణా చేయాలని, ప్రతి వాహనానికి జీపీఎస్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో ఆలస్యం కాకుండా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా మరియు మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐడిఓసి నందు.కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియ నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రవాణా శాఖ అధికారి సంధాని, తూనికల కొలతలు, కార్మిక శాఖ అధికారులు,రైస్ మిల్లర్లు రవాణా కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో
# అద్భుతమైన అభివృద్ధి సాధించింది

**రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు**



**రాజేంద్రనగర్,ఏఫ్రిల్ 24,( నినాదం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల లో రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్లో హైదర్ షాకోట్, బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్ డివిజన్లకు బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి నాయకులు కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమాశంలో మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు వ్యవసాయం సాగునీరు మౌలిక వసతులు సంక్షేమ పథకాల అమలు తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని అన్నారు. అయితే నేడు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాష్ట్ర పరిస్థితి దెబ్బతిన్నదని విమర్శించారు, ప్రభుత్వం సక్రమంగా పనిచేయడంలో విఫలమైందని, అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని రైతులకు రైతుబంధు రైతు బీమా వంటి పథకాల ద్వారా చెరువుల పునరుద్దరణ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపంచాయని తెలిపారు.ప్రజలను మోసపూరిత వాగ్దానంతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పరిపాలనలో అసమర్థత చూపుతుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబాటు స్పష్టంగా కనిపిస్తుందని సంక్షోభం దిశగా వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే ఈ పరిస్థితిని గమనిస్తున్నారని మళ్ళీ కేసీఆర్ నాయకత్వం అవసరమని భావన ప్రతి ప్రాంతంలో వ్యక్తమవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం రాజేందర్ నగర్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ.....ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యానికి ప్రతీకగా మారిందని ఘాటుగా విమర్శించారు. ప్రజల ఆశలను తుంచేసి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు బాధ్యతల నుంచి తప్పించుకుంటుందని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని సంక్షేమ పథకాలు గందరగోళంలో పడిపోయాయని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని రాముడు యాదవ్ అన్నారు. ప్రజల జీవితంలో స్పష్టమైన అసంతృప్తి కనిపిస్తుందని, ఇది కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శమని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వ్యవసాయం ఐటి, ఉపాధి రంగాల్లో తీవ్ర అనిశ్చితి నెలకొందని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేయడం సంక్షేమ పథకాలను సరిగా అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను భారీ స్థాయిలో నిర్వహిస్తామని ప్రతి డివిజన్లో జెండాలు ఎగరేస్తామని, పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు ఎండగడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారి శాంతి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య యాదవ్, మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాయిల్, బండ్లగూడ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, ఎం నవీన్ కుమార్, పి మహేష్, సంతోష్ గౌడ్, మహేందర్, సందీప్, ప్రసాద్, పక్రుద్దీన్, మల్లీశ్వరి, మౌనిక, ఇంతియాజ్, రాజేష్,,నాగరాజు, రాజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పప్పీ, సుధాకర్, ఎం చందర్రావు, జి చంద్రశేఖర్, పి అస్మిన్ కుమార్, సంతోష్, యాదగిరి, ఏ వెంకటేష్, సయ్యద్ అఫ్రోజ్, రాజ్ కుమార్, మాలిక్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

N NADAM CINEMA

# దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ

**పూజా కార్యక్రమాలతో ప్రారంభం**



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెంద వద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో, టాలీవుడ్ హిట్ దర్శకుడు కలయికలో వస్తున్న ఈ చిత్రం అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈద్ విడుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సినిమా, సల్మాన్ ఖాన్ కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, గత కొన్నాళ్లుగా సల్మాన్ ఖాన్ హిట్స్ అందించలేక నిరాశలో ఉన్నారు.టాలీవుడ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమాతో అయిన మంచి హిట్ అందుకుంటాడా అనేది చూడాలి.

# లీగల్ వివాదాల్లో దృశ్యం-3

**ఆలస్యం కానున్న విడుదల**




మలయాళ వెండితెరపై సంచలనం సృష్టించిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో మోహన్ లాల్ హీరోగా వచ్చిన ఈ సిరీస్ సంచలనాలు సృష్టించింది. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడవ భాగం 'దృశ్యం 3' కోసం ప్రేక్షకులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చట్టపరమైన చిక్కుల్లో పడటం ఇప్పుడు కేరళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాను నిర్మిస్తున్న ఆశీర్వాద్ సినిమాస్ సంస్థ గతంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్‌తో కుదుర్చుకున్న డిజిటల్ డీల్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెజాన్ ప్రైమ్ సంస్థ ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు, డిజిటల్ సంస్థకు అనుకూలంగా కీలక తీర్పునిచ్చింది. మే 15వ తేదీ వరకు 'దృశ్యం 3' సినిమాకు సంబంధించి ఎలాంటి కొత్త డీల్స్ క్షి లేదా ఇతర డిజిటల్ హక్కులు కుదుర్చుకోకూడదని నిర్మాతలకు స్టే ఆర్డర్ జారీ చేసింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర యూనిట్ డైలమాలో పడింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మే 21న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిన నేపథ్యంలో సమస్య త్వరగా కొలిక్కి రాకపోతే మే 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు మోహన్ లాల్ అభిమానులు మాత్రం ఈ వివాదం త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు.

# మరోమారు వాయిదా దిశగా పెద్ది

**జూన్ 4 నుంచి 24కు మారినట్లు వార్తలు**




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం మల్టీ స్పోర్ట్స్ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందుతోంది. ఇప్పటికే చిత్రీకరణ దాదాపు పూర్తయిందని, ఒక పాట మినహా మిగతా భాగం ముగిసినట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఆ చివరి పాట చిత్రీకరణ కొనసాగుతుండగా, విడుదల తేదీపై కూడా స్పష్టత వస్తోంది. ముందుగా జూన్‌లో సినిమా విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఖచ్చితమైన తేదీని మాత్రం వెల్లడించలేదు. తాజా సమాచారం ప్రకారం, ఇంకా పూర్తి చేయాల్సిన పనులు ఉండటంతో జూన్ 4న సినిమా విడుదల కష్టమని తెలుస్తోంది. దీంతో జూన్ 25ను విడుదల తేదీగా నిర్ణయించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదే జరిగితే జూన్ 24 రాత్రి నుంచే ప్రీమియర్ ప్రదర్శనలు కూడా ఉండే అవకాశముంది. ఈ విడుదల తేదీపై చిత్రబృందం నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.

# క్రైమ్ థ్రిల్లర్ కథ... పరమపదసోపానం




అర్జున్ అంబటి, జెనిఫర్ ఇమాన్యుయేల్ జంటగా నటించిన చిత్రం 'పరమపద సోపానం'. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిం చిన ఈ యాక్షన్ రివెంజ్ డ్రామా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ఏ మేరకు ఆకట్టుకుందో విశ్లేషణలోకి వెళ్లి తెలుసుకుందాం. హెల్త్ కమిషనర్ సత్యప్రకాష్ (కోటేశ్వరరావు) దారుణ హత్యతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడుతుంది. ఈ హైప్రొ÷ల్ కేసును ఛేదించే బాధ్యతను అశ్వద్ధామ (అజయ్ రత్నం) స్వీకరిస్తాడు. అయితే ఈ కేసులో ప్రధాన సాక్షిగా అర్జున్ (అర్జున్ అంబటి) అనే గేమింగ్ డిజైనర్‌ను గుర్తిస్తారు. అయితే, అర్జున్ ఓ మానసిక సమస్యతో బాధపడుతుంటాడు. తనను ఎవరో చంపాలని ప్రయత్నిస్తున్నారనే భయంలో ఉన్న అర్జున్‌కు రక్షణగా క్రైమ్ బ్రాంచ్ సీఐ నేహా (జెనిఫర్ ఇమాన్యుయేల్) బృందాన్ని నియమిస్తారు. మరోవైపు వరుసగా ప్రభుత్వ అధికారులు హత్యకు గురవుతుంటారు. ఈ హత్యల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? హెల్త్ మినిస్టర్ పురుషోత్తం రెడ్డి (పిల్లా ప్రసాద్) పాత్ర ఏమిటి? అసలు 'పాలకడలి' అనే గ్రామానికి, ఈ కథకు ఉన్న సంబంధం ఏంటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా. దర్శకుడు నాగ శివ తన తొలి ప్రయత్నంలోనే ఒక బలమైన సామాజికాంశాన్ని కమర్షియల్ హంగులతో జోడించి తెరకెక్కించడంలో విజయం సాధించారు. మొదటి భాగం వరుస హత్యలు, సస్పెన్స్ అంశాలతో పాటు మెహబూబ్ బాషా కామెడీతో సరదాగా సాగిపోతుంది. ఇక ఇంటర్వెల్ ట్విస్ట్ సెకండాఫ్ పై ఆసక్తిని పెంచుతుంది. రెండవ సగం కథ వేగం పుంజుకుంటుంది. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ మరియు క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. కేవలం 1 గంటా 47 నిమిషాల నిడివి ఉండటం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్. అర్జున్ అంబటి కథకు సరిగ్గా సరిపోయాడు.

# యాక్షన్ సన్నివేశాల్లో దీపిక



షారుక్‌ఖాన్, సిద్దార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా జరుగుతోన్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆమెపై యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. రెండోసారి తల్లి కానున్నట్లు దీపిక ఇటీవల ప్రకటించారు. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తగ్గిస్తారని అంతా అనుకున్నారు. దానికి భిన్నంగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో దీపిక భారీ యాక్షన్ సీన్స్ చేశారట. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఈ పోరాట సన్నివేశాలు రూపొందించినట్లు సమాచారం. త్వరలోనే 8 మందితో కూడిన సన్నివేశాన్ని కూడా సిద్దార్థ్ చేసినట్లు తెలుస్తోంది. ఇసుకలో ఈ÷ట్ తీయనున్నారట. షారుక్, దీపిక ఇద్దరూ కలిసి ఈ÷ట్ చేయనున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మరోవైపు ఈ సినిమా విడుదలను డిసెంబర్ 24కే ఖరారు చేస్తూ టీమ్ తాజాగా కొత్త వీడియోను పంచుకుంది. దీంతో అనుకున్న సమయానికి సినిమా వస్తుందా? రాదా? అనే వార్తలకు చెక్ పడింది. క్రిస్మస్‌కు కింగ్ సందడి షురూ అంటూ అభిమానులు ఆ వీడియోను పంచుకుంటున్నారు.

# సితార పిక్చర్స్‌లో నితిన్




యంగ్ హీరో నితిన్ వరుస ఫ్లాపులతో బాగా వెనుకబడిపోయాడు. బీష్మ తర్వాత సరైన హిట్ లేక సతమతమవుతున్నాడు. దాంతో లాంగ్ గ్యాప్ తీసుకున్న నితిన్ మరొక సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం ద్వారా సోము, నర్రి అనే ఇద్దరు డెబ్యూ డైరెక్టర్లు టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నారు. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త చిత్రం మే 4వ తేదీన లాంఛనంగా ప్రారంభించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మే 6వ తేదీ నుంచే రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. ప్రీ ప్లాన్ షెడ్యూల్ తో కేవలం 55 రోజుల్లోనే ఈ సినిమా పూర్తి షూటింగ్‌ను కంప్లీట్ చేయాలని మేకర్స్ పెట్టుకున్నారు. అంటే దాదాపు రెండు నెలల లోపే షూటింగ్ పార్ట్ అంతా పూర్తయిపోతుంది. నితిన్ కెరీర్‌లో ఇది వన్ ఆఫ్ ది ఫాస్టెస్ట్ ప్రాజెక్ట్ అని చెప్పవచ్చు. ఈ చిత్రంలో నితిన్ సరసన కథానాయికగా రితికా నాయక్ నటించబోతున్నట్లు సమాచారం. 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాతో మెప్పించిన రితికాకు ఇది నితిన్‌తో ఫస్ట్ మూవీ. ఇక ఈ చిత్రానికి 'విరాటపర్వం' ఫేమ్ సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించబోతున్నారు. మరో ఎన్నాళ్ళుగానో హిట్ కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా నితిన్ కు డెబ్యూ డైరెక్టర్స్ హిట్ ఇస్తారో లేదో చూడాలి.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787